


మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అభ్యర్థిత్వం ఖరారు కాగానే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు


# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

మంగళవారం | 22 | ఆగస్టు | 2023 | పేజీలు : 10


# ఎన్నికల సమరానికి సై..

బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన
పది స్థానాలకూ కేటాయింపు
ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంబరాలు
ఇకపై ఉధృత ప్రచారమే...



పువ్వాడ అజయ్ కుమార్
ఖమ్మం



సండ్ర వెంకటవీరయ్య
సత్తుపల్లి



కందాళ ఉపేందర్‌రెడ్డి
పాలేరు



బాణోత్ మదన్‌లాల్
వైరా



రేగా కాంతారావు
పినపాక



మెచ్చా నాగేశ్వరరావు
అశ్వారావుపేట



ఎర్రబెల్లి
దయాకర్‌రావు
పాలకుర్తి



లింగాల కమల్‌రాజ్
మధిర



వనమా వెంకటేశ్వరరావు
కొత్తగూడెం



హరిప్రియ నాయక్
ఇల్లందు



తెల్లం వెంకట్రావ్
భద్రాచలం



డిఎస్ రెడ్యా నాయక్
డోర్నకల్



శంకర్ నాయక్
మహబూబాబాద్

**ఖమ్మం, ఆగస్టు 21(మనం బ్యూరో) :** రాబోయే ఎన్నికల సమరానికి గులాబీ అభ్యర్థులు రెడీ అయ్యారు. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో పోటీ చేసే తమపార్టీ అభ్యర్థులను ప్రకటించారు. వైరా మినహా సిట్టింగులందరికీ టికెట్లు దక్కాయి. గతంలో పోటీ చేసి ఓడిపోయిన లింగాల క మల్ రాజ్‌కు మధిర, తెల్లం వెంకట్రావ్‌కు భద్రాచలం స్థానాన్ని కేసీఆర్ కేటాయించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్, టిడిపి నుండి గెలుపొంది అనంతరం కాలంలో అధికార 2లో..

# కిం కర్తవ్యం..?



– తుమ్మల, జలగం, రాములు నాయక్‌కు కేసీఆర్ షాక్
– పార్టీలోనే ఉంటారా... ఊహించని నిర్ణయం తీసుకుంటారా..
– జిల్లాలో చర్చోపచర్చలు



వివరాలు 2లో..




# మద్యం షాపులకు లాటరీ

## 122 మద్యం షాపులకు గాను 7207 దరఖాస్తులు

**ఖమ్మం, ఆగస్టు 21(మనం బ్యూరో):** నూతన మద్యం పాలసీ 2023–2025 సంవత్సరాల కాలపరిమితితో కూడిన లైసెన్సుల జారీ కోసం సోమవారం స్థానిక సీక్వెల్ రిసార్ట్స్‌లో లాటరీ పద్ధతిలో మద్యం దుకాణాల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, నగర పాలక 2లో..



## గార్లఒడ్డులో బాలాజీ నాయక్ ప్రత్యేక పూజలు

**ఏన్కూరు, ఆగస్టు 21(మనం న్యూస్):** మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వైరా నియోజకవర్గ నాయకులు బానోతు బాలాజీ నాయక్ దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. సోనియమ్మ సారె పేరుతో నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. దానికి సంబంధించిన ప్రచార రథానికి పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఆనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమరానికి సై

(మొదటి పేజీ తరువాయి)

పార్టీలో చేరిన వారందరికీ కేసీఆర్ మరోసారి అవకాశం కల్పించారు.

ఖమ్మం జిల్లాలో ఖమ్మం నుండి మంత్రి అజయ్‌కుమార్, పాలేరు నుండి ఎంఎల్‌ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి, మధిర నుండి జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజ్, సత్తుపల్లి నుండి ఎంఎల్‌ఏ సండ్ర వెంకటవీరయ్య, వైరా నుండి మాజీ ఎంఎల్‌ఏ బాణోత్ మదన్‌లాల్ పోటీ చేయనున్నారు. వైరా ఎంఎల్‌ఏ రాములు నాయక్‌కు కేసీఆర్ షాకిచ్చారు. ఆయనను కాదని మదన్‌లాల్‌కు అవకాశమిచ్చారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం నుండి ఎంఎల్‌ఏ వనమా వెంకటేశ్వరరావు, ఇల్లందు నుండి ఎంఎల్‌ఏ హరిప్రియ నాయక్, పినపాక నుండి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, అశ్వారావుపేట నుండి ఎంఎల్‌ఏ మెచ్చా నాగేశ్వరరావు, భద్రాచలం నుండి తెల్లం వెంకట్రావ్ పోటీ చేయనున్నారు.

మహబూబాబాద్ జిల్లాలో మహబూబాబాద్ నుండి శంకర్ నాయక్, డోర్నకల్ నుండి డిఎస్ రెడ్యా నాయక్, పాలకుర్తి నుండి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పోటీ చేయనున్నారు.

**జిల్లాల్లో పెద్దెత్తున సంబరాలు**

బిఆర్‌ఎస్ అభ్యర్థుల ఖరారుతో ఆయా నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మంత్రి పువ్వాడ క్యాంప్ కార్యాలయంలో పార్టీ నాయకులు బాణా సంచా కాల్చి సంబరాలు జరిపారు. టికెట్ ఖరారయ్యాక మధిర వెళ్లిన జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజ్‌కు బిఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. వైరాలో బాణోత్ మదన్‌లాల్ క్యాంప్ కార్యాలయంలో సంబరాలు జరిగాయి. సత్తుపల్లిలోనూ సంబరాలు మిన్నంటాయి. నిన్న, మొన్నటి దాకా ఇల్లందులో అధికార పార్టీ నేతల్లో విబేధాలు భగ్గుమన్న నేపథ్యంలో హరిప్రియ నాయక్‌కు టికెట్ కేటాయించడంతో గ్రంథాలయ ఛైర్మన్ దిండిగల రాజేందర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చారు. కొత్తగూడెం నుండి అనేక మంది పోటీ పడుతున్న నేపథ్యంలో వనమా వైపే కేసీఆర్ మొగ్గు చూపడంతో ఆయన అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. భద్రాచలంలో ఇటీవల బిఆర్‌ఎస్‌లో చేరిన తెల్లం వెంకట్రావ్‌కు టికెట్ ఖరారు అయిన నేపథ్యంలో అసమ్మతి వర్గం ఏం నిర్ణయం తీసుకుంటుందనేది వేచి చూడాల్సిందే.

**ఇకపై ఉధృత ప్రచారమే...**

ఇప్పటి వరకు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిత్యం నియోజకవర్గాల్లో తిరుగుతున్న ఎంఎల్‌ఏల అభ్యర్థిత్వాలు ఖరారు కావడంతో ఎన్నికల ప్రచారం ముమ్మరం కానుంది. గత ఎన్నికల్లోనూ కేసీఆర్ ముందే అభ్యర్థులు ఖరారు చేయడంతో ముందస్తుగానే ప్రచారం నిర్వహించారు. ఈసారీ కూడా కేసిఆర్ అదే వ్యూహం అనుసరించడంతో ఉమ్మడి జిల్లాలో ఎన్నికల ప్రచారం ఉధృతం కానుంది. పాలేరు, వైరా, ఇల్లందు, భద్రాచలం నియోజకవర్గాల్లో ఎవరికి టికెట్ వస్తుందనే దానిపై పలు ఊహగానాలు వెల్లవెత్తాయి. వాటన్నింటినీ కేసీఆర్ పటాపంచలు చేస్తూ అభ్యర్థులను ప్రకటించడంతో ఆ ప్రచారానికి తెరపడినట్లయింది. ఇప్పుడిక ఎన్నికల ప్రచారం ఉధృతం కానుంది.

# కిం..కర్తవ్యం

### తుమ్మల, జలగం, రాములు నాయక్‌కు కేసీఆర్ షాక్
### పార్టీలోనే ఉంటారా...
### ఊహించని నిర్ణయం తీసుకుంటారా..
### జిల్లాలో చర్చోపచర్చలు

**ఖమ్మం, ఆగస్టు 21(మనం బ్యూరో) :** మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, మాజీ ఎంఎల్‌ఏ జలగం వెంకట్రావ్‌కు, వైరా ఎంఎల్‌ఏ రాములు నాయక్‌కు ముఖ్యమంత్రి కేసీఆర్ షాకిచ్చారు. ఈసారి ఎన్నికల్లో వారికి పోటీ చేసే అవకాశం కల్పించకుండా కేసీఆర్ నిర్ణయించడంతో వారి అనుచరులు ఖిన్నులయ్యారు. ఊహించని పరిణామంతో ఆందోళనకు గురైన వారి అనుచరులు తమ నేతలు ఏ నిర్ణయం తీసుకుంటారా అని ఎదురుచూస్తున్నారు. సోమవారం రాత్రి వరకు వారు ఎలాంటి నిర్ణయం ప్రకటించలేదు.

1983 నుండి జిల్లా ఎన్నికల సమరంలో తన దైన పాత్ర పోషించిన తుమ్మల నాగేశ్వరరావుకు ఈసారి అధికార పార్టీ మొండిచేయి చూపింది. గత ఎన్నికల్లో పాలేరు నుండి పోటీ చేసి ఓడిపోయిన తుమ్మల అనంతరం కాలంలో జిల్లా రాజకీయాల్లో ఉత్సాహంగా పాల్గొనలేదు. అడపాదడపా పాలేరు నియోజకవర్గంలో పర్యటిస్తూ కార్యకర్తలను కలుసుకునేవారు. ఎక్కువ కాలం తన స్వగ్రామానికే పరిమితమయ్యారు. ఈ సందర్భంలో ఆయనకు ఎంఎల్‌సి సీటు ఇచ్చి మంత్రిని చేస్తారని అనేక ఊహగానాలు చక్కర్లు కొట్టాయి. అవేమీ నిజం కాలేదు. చివరకు పాలేరులో తుమ్మలను కాదని కాంగ్రెస్ నుండి వచ్చిన కందాళ ఉపేందర్‌రెడ్డికే కేసీఆర్ టికెట్ కేటాయించారు. ఈ నేపథ్యంలో తుమ్మల ఏ నిర్ణయం తీసుకుంటారానేది ఇంకా బయటకు వెల్లడి కాలేదు. పార్టీలోనే ఉంటూ కందాళకు సహకరిస్తారా లేక వేరే పార్టీలో చేరి పాలేరులో పోటీ చేస్తారా అన్నది భవిష్యత్‌లో తేలనుంది.

**తొలి బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఏ జలగంకు ఊహంచని షాక్**

జిల్లా రాజకీయాల్లో, అభివృద్ధిలో తనదైన పాత్ర పోషించిన జలగం వెంగళరావు రాజకీయ వారసుడు వెంకట్రావ్‌కు ఈసారి సొంత పార్టీ షాకిచ్చింది. కాంగ్రెస్ నుండి బిఆర్‌ఎస్లో చేరిన వెంకట్రావ్ 2014 ఎన్నికల్లో కొత్తగూడెం నుండి గులాబీ గుర్తుపై పోటీ చేసి గెలుపొందారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గులాబీ పార్టీకి తొలి ఎంఎల్‌ఏ అతనే. 2018లో కొత్తగూడెంలో నుండి బరిలోకి దిగి ఓడిపోయారు. అనంతరం కాలంలో కాంగ్రెస్ నుండి బిఆర్‌ఎస్‌లో చేరిన వనమా వెంకటేశ్వరరావుకు కేసీఆర్ ప్రాధాన్యత ఇవ్వడమే గాకుండి టికెట్ కేటాయించడంతో జలగం వెంకట్రావ్ పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. వనమా ఎన్నికపై కోర్టుకు వెంకట్రావ్ వెళ్లారు. ఇటీవల హైకోర్టు వనమా ఎన్నికను కొట్టివేసింది. దీనిపై వనమా సుప్రీంకోర్టుకు వెళ్లారు. అక్కడ హైకోర్టు తీర్పుపై స్టే ఇచ్చింది. ఇలా పచ్చగడ్డి వేస్తే భగ్గు మనే వీరి మధ్య సఖ్యత అనేది సందేహమే. ఈ నేపథ్యంలో వెంకట్రావ్ ఏం నిర్ణయం తీసుకుంటారనేది త్వరలోనే తేలనుంది. వీరితో పాటు కొత్తగూడెం సీటు ఆశించి ప్రచారం చేసుకున్న గడల శ్రీనివాసరావు, వైరా ఎంఎల్‌ఏ రాములు నాయక్ రానున్న కాలంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది తేలాల్సి ఉంది.

# మద్యం షాపులకు...

(మొదటి పేజీ తరువాయి)

సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ లతో కలిసి, కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ పూర్తి చేశారు. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 122 మద్యం షాపులకు గాను మొత్తం 7207 దరఖాస్తులు దాఖలయ్యాయి. అత్యధికంగా 36వ నెంబర్ మద్యం దుకాణానికి 149 దరఖాస్తులు రాగా, 71, 94వ నెంబర్ మద్యం షాపుల లైసెన్స్ కోసం 32 చొప్పున అత్యల్పంగా దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని వేదిక పైకి ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియను ఆద్యంతం ఫొటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా రిసార్ట్ తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి వైన్ షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా సీక్వెల్ రిసార్ట్ వద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి. నాగేంద్ర రెడ్డి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, ఎక్సైజ్ సిఐ లు, ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా ముగిసింది.

# అభివృద్ధి పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపన

### నగరాభివృద్ధిలో భాగంగానే రూ.కోట్ల నిధులు మంజూరు



**ఖమ్మం, ఆగస్టు 21(మనం బ్యూరో) :** ఖమ్మం నగరంలో చేపట్టినున్న పలు అభివృద్ధి పనులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం శంకుస్థాపన చేశారు. 27వ డివిజన్ శ్రీనివాస నగర్ నందు రూ.50 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 56వ డివిజన్ విజయ్ నగర్ కాలని లో రూ.90 లక్షలతో నిర్మించనున్న సిసి డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 6వ డివిజన్ ప్రశాంతి నగర్ లో రూ.90 లక్షలతో నిర్మించనున్న సిసి డ్రెయిన్ల నిర్మాణ పనులకు, ప్రశాంతి నగర్ శ్రీ షిరిడి సాయిబాబా మందిరం ముఖ ద్వారం అర్చ్ నిర్మాణ పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నగరం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో డివిజన్లలో విస్తరిస్తున్న ప్రాంతాల్లో కొత్త రోడ్లు, కొత్త డ్రెయిన్లు, వీధి దీపాలు, తాగునీరు ఇలా ప్రజల కోసం అనేక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి అనేక ప్రత్యేక నిధులు తెచ్చుకుని నగరాన్ని సుందరంగా మార్చామని, ముఖ్యంగా సిసి రోడ్లు, సీసీ డ్రెయిన్ల పై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. ప్రజల భాగస్వాములతో అభివృద్ధి చేస్తే బాగా అభివృద్ధి జరుగుతుందని బలంగా నమ్మేవాడిని కాబట్టే ఖమ్మం ఇంతటి నగరాభివృద్ధి సాధ్యమైందన్నారు. నగరాభివృద్ధి కోసం ఎంతో నిబద్ధతతో పని చేశామని అన్నాడు. ప్రతి డివిజన్ లో పూర్తిస్థాయిలో ఇంటింటికీ మంచినీళ్లు, మట్టి రోడ్లు లేని రోడ్లు కల్పించానన్నారు. నేను ఇక్కడే పుట్టా ఇక్కడే పెరిగా, ఖమ్మం నగర ప్రజల్ని నాకు కుటుంబ సభ్యులుగా నాకు ఇచ్చిన అస్థి అని పేర్కొన్నారు. నగర ప్రజలకు అవసరమయ్యే పార్కులు, లకారం ట్యాంక్ బండ్, రహదారి విస్తరణ లు, ఓపెన్ జిమ్ లు, పబ్లిక్ టాయిలెట్స్ ఇలా అనేక పనులు చేశామన్నారు. మళ్ళీ నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే ఇప్పుడున్న దానికి రెండు రెట్లు మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన రూ.50 కోట్లతో ప్రతి డివిజన్ లో దాదాపు రూ.90 లక్షలు కేవలం డ్రెయిన్లు మంజూరు చేసి పనులు మొదలుపెట్టామన్నారు. దాదాపు 180 కిలోమీటర్ల డ్రెయిన్లు నిర్మిస్తున్నామని అన్నారు. ఇలా అనేక పనులు చేసి ప్రజల కోసం, వారికి కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని, ఇలా అనేక కొత్త కొత్త ఆలోచనలు నా మదిలో ఉన్నాయని వాటన్నిటిని ఖమ్మంలో అమలు చేయాలని నా అభిమతమని అందుకే బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మళ్ళీ గెలిపించుకోవాల్సిన అవసరం మనపై ఉందన్నారు.

# భద్రాద్రి అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు

## తెల్లం అభ్యర్థిత్వంపై నాయకులు, కార్యకర్తలు అసంతృప్తి

## అసంతృప్తి వాదులు కలసి పని చేస్తారా..! పార్టీ మారతారా....?



**భద్రాచలం, ఆగస్టు 21(మనం న్యూస్):** రెండు నెలలు కాకముందే కాంగ్రెస్ పార్టీ నుంచి తిరిగి బీఆర్ఎస్‌లో చేరిన తెల్లం వెంకట్రావు భద్రాచలం అసెంబ్లీ టిఆర్ఎస్ టికెట్ దక్కించుకున్నారు. 2018 లో టిఆర్ఎస్ పార్టీ నుంచి భద్రాచలం అసెంబ్లీ స్థానానికి పోటీ చేసి సీటింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేతిలో ఓడిపోయారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అనుచరులలో తెల్లం వెంకట్రావు ఒక్కరు. గత రెండు నెలల క్రితం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు తెల్లం వెంకట్రావు కూడా రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్‌లో టికెట్ రాదని గ్రహించి, పార్టీ అధిష్టానం తనకే భద్రాచలం అసెంబ్లీ సీటు కేటాయిస్తాని హామీ ఇవ్వడంతో, గత ఐదు రోజుల క్రితమే మళ్లీ బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయ్యారు. అధిష్టానం ఇచ్చిన హామీ మేరకు సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన తొలి జాబితాలో తెల్లం వెంకట్రావ్ కి కూడా భద్రాచలం అసెంబ్లీ టికెట్ కేటాయించారు. అయితే గత ఐదు రోజుల క్రితం తెల్లం వెంకట్రావ్ కి పార్టీ టికెట్ కేటాయించవద్దని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు కి భద్రాచలం ముఖ్య నాయకులు వినతి పత్రం సమర్పించారు. సోమవారం మొదటి జాబితా విడుదలవుతున్న సందర్భంలో కూడా భద్రాచలం సీటు ఆశిస్తున్న బోధ బోయిన బుచ్చయ్య ఆధ్వర్యంలో భారీ కాన్వాయ్ తో రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ని కలిసి టిక్కెట్ వెంకట్రావ్ కి ఇవ్వ వద్దని డివిజన్ వ్యాప్తంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు వెళ్లి విజ్ఞప్తి చేశారు. అధిష్టానం బెల్లం వెంకట్రావ్ కి భద్రాచలం అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించింది. మరి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు వెంకట్రావుకి సహకరిస్తారా..!లేదా పార్టీ మారుతారా..? అనేది రానున్న రోజుల్లో వేచి చూడాల్సిన పరిస్థితి.

**సిపిఎంతో పొత్తులు లేనట్టే......**

మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి కమ్యూనిస్ట్ పార్టీలు సిపిఐ, సిపిఎం మద్దతు ఇవ్వడంతో అక్కడ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించారు. అప్పటినుంచి 2024 ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీలతో బిఆర్ఎస్ పార్టీ పొత్తు ఉంటుందని, ఇరు పార్టీల అధినాయకులు కొన్ని సందర్భంలో ప్రకటించారు. పొత్తుల్లో భాగంగా భద్రాచలం సిపిఎం పార్టీకి కేటాయిస్తారు అనే ప్రచారం విస్తృతంగా జరిగింది. భద్రాచలం బిఆర్ఎస్, సిపిఎం పార్టీ నాయకులు కూడా అలాగే ఉంటుందని భావించారు. సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మొదటి జాబితాలో భద్రాచలం అసెంబ్లీ అభ్యర్థిగా తెల్లం వెంకట్రావు పేరుని ఖరారు చేశారు. దీనిబట్టి టిఆర్ఎస్ కమ్యూనిస్టులు మధ్య పొత్తు ఉండదని స్పష్టం అయింది. రానున్న ఎన్నికల్లో భద్రాచలం లో త్రిముఖ పోటీ ఉండబోతోంది. ప్రజలు ఏ పార్టీకి పట్టం కడతారో వేచి చూడాల్సిందే.

# రోటరీ సభ్యులందరూ సేవకు ప్రతిరూపాలు

## -పద్మశ్రీ అవార్డు గ్రహీత, బ్రహ్మశ్రీ డా.గరికపాటి నరసింహారావు




**భద్రాచలం, ఆగస్టు 21( మనం న్యూస్) :** భగవంతుని అనుగ్రహం పొందిన వారు మాత్రమే రోటరీ సభ్యులు కాగలుగుతారని, రొటేరియన్లు అందరూ సేవకు ప్రతిరూపాలు, భగవంతునికి ప్రీతిపాత్రులు అని పద్మశ్రీ అవార్డు గ్రహీత, బ్రహ్మశ్రీ డా.గరికపాటి నరసింహారావు ఉద్ఘాటించారు. హైదరాబాద్ జలవిహార్ నందలి వేదిక కన్వెన్షన్ హాలు లో గవర్నరు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణా రాష్ట్ర, గుంటూరు ప్రకాశం జిల్లాల పరిధి లోని రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా-3150 మెంబర్షిప్ పబ్లిక్ ఇమేజ్ సెమినార్ కార్యక్రమానికి విశిష్ట అతిధి గా పాల్గొన్న పద్మశ్రీ అవార్డు గ్రహీత, బ్రహ్మశ్రీ డా.గరికపాటి నరసింహారావు పాల్గొని తన ప్రవచనం ద్వారా సేవకు అర్థం పరమార్థం తెలియజేస్తూ కార్యక్రమంలో పాల్గొన్న సభికులను ఉత్తేజితులను చేశారు. రోటరీ సభ్యులు అందరూ సమాజ సేవలో పునీతులవుతున్నారని ప్రశంషిస్తూ, మహిళలు శక్తి స్వరూపులనీ మహిళలను ఎల్లవేళలా గౌరవించాలని, కాబట్టి మరింత మంది మహిళామణులకు కుడా రోటరీ సంస్థలో సభ్యత్వం కల్పించి మహిళలను కూడా సమాజ సేవలో భాగస్వాములను చేస్తూ రోటరీ సేవలను మరింతగా విస్తృతపరుచాలని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా-3150 గవర్నరు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి తో పాటుగా ముఖ్యాతిధి గా ఒరిస్సా రాష్ట్ర రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నరు జయశ్రీ మహంతి, గౌరవ అతిథులుగా రోటరీ ఇంటర్నేషనల్ ఏరియా మెంబర్షిప్ డేవలప్మెంట్ ఛైర్మన్ .వీరభద్రారెడ్డి, రోటరీ ఇంటర్నేషనల్ ఏరియా పబ్లిక్ ఇమేజ్ డేవలప్మెంట్ ఛైర్మన్ .మునిగిరీష్, కార్యక్రమ నిర్వాహకులు.టి వీ ఆర్ మూర్తి, కాబోయే గవర్నర్లు .శరత్ చౌదరి, డా.యస్ వి రాంప్రసాద్, జిల్లా ట్రైనర్ పిడీజీ కొంపెల్లి ప్రభాకర్, పిడీజీ డా.చిలుకూరి శరత్ బాబు, పిడీజీ శివన్నారాయణ తాజా మాజీ గవర్నర్.తాళ్ల రాజశేఖర్ రెడ్డిజిల్లా ప్రధమ మహిళ .అన్నపూర్ణా శంకర్ రెడ్డి తో పాటుగా అనేకమంది రోటరీ ప్రముఖులతో పాటుగా వివిధ క్లబ్బులు నుండి వచ్చిన 400 మంది క్లబ్బుల నాయక శ్రేణులు పాల్గొన్నారని, విశిష్ట అతిధి గా పద్మశ్రీ అవార్డు గ్రహీత, బ్రహ్మశ్రీ డా.గరికపాటి నరసింహారావు పాల్గొనడం వారి ప్రవచనం వినడం తమ అదృష్టంగా భావిస్తున్నామనితెలంగాణా రాష్ట్,గుంటూరు ప్రకాశం జిల్లాల పరిధి లోని రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా-3150 గవర్నరు డా. బూసిరెడ్డి శంకర్ రెడ్డి తెలిపారు

# కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న డాక్టర్ చందా సంతోష్



**మణుగూరు, ఆగస్టు 21 (మనం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ నుండి పినపాక నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి అభ్యర్థిత్వం కోసం టిపిసిసి సభ్యులు డాక్టర్ .చందా సంతోష్ కుమార్ డీసీసీ అధ్యక్షుడు పోదెం వీరయ్య ఆశీస్సులతో చందా లింగయ్య ఆధ్వర్యంలో గాంధీభవన్ లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు తాళ్లూరి చక్రవర్తి , భద్రాద్రి జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహిముద్ ఖాన్, జిల్లా కార్యదర్శి చెల్లా వెంకట్ నారాయణ,పినపాక నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు కోర్స ఆనంద్, జనరల్ సెక్రెటరీ మిట్టపల్లి నితిన్, బ్లాక్ ప్రెసిడెంట్ బెల్లంకొండ వాసుదేవరావు,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, ఉపాధ్యక్షుడు పులిపాటి పాపారావు, కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, పినపాక మండల అధ్యక్షులు గుడిశాల రామనాథం, బూర్గంపాడు మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎమ్మెల్యే మెచ్చా కృతజ్ఞతలు



**దమ్మపేట, ఆగష్టు 21(మనం న్యూస్) :** ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అశ్వరావుపేట ఎంఎల్ఏ మెచ్చ నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రానున్న రోజుల్లో ప్రజలకు కార్యకర్తలకు అండగా ఉండి నియోజకవర్గంలో మరింత అభివృద్ధికి కృషి చేస్తానని గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా టికెట్ వచ్చిన సందర్భంగా పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే హరిప్రియకు టికెట్ కేటాయించినందుకు సంబరాలు



**ఇల్లందు, ఆగస్టు 21 (మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థిగా హరిప్రియ నాయక్ ను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో ఇల్లందులు సంబరాల మిన్నంటాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్ టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పరచూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ సీఎం కేసీఆర్ టికెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎంతోమంది అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఎన్ని దుష్ప్రచారాలు చేసిన సీఎం కేసీఆర్ ఎంతో నమ్మకంతో మరల టికెట్ కేటాయించడం ఆనందం వ్యక్తం చేశారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయకులు భారీ మెజారిటీతో గెలిపించుకొని మరోసారి అసెంబ్లీకి పంపుతామని తెలిపారు. బానోత్ హరిప్రియ నాయకులు ఎమ్మెల్యే టికెట్ ఖరారు కావడం పట్ల ఇల్లందు నియోజకవర్గం వ్యాప్తంగా పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఇల్లందు గ్రామీణ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ వివిధ స్థాయి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

## జిల్లా సమగ్ర శిక్ష డేటా ఎంట్రీ ఆపరేటర్ల సంఘం ఉపాధ్యక్షులు ఊదర మోహన్



**బూర్గంపహాడ్, ఆగస్టు 21 (మనంన్యూస్):** తెలంగాణా రాష్ట్ర సమగ్ర శిక్షలో గత 15 ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని వెంటనే మినిమం టైం స్కేల్ అమలుచేయాలని జిల్లా సమగ్ర శిక్ష డేటా ఎంట్రీ ఆపరేటర్ల సంఘం ఉపాధ్యక్షులు ఊదర మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్ష ప్రాజెక్టు నందు జిల్లా మండల స్కూల్ కాంప్లెక్స్ పాఠశాల స్థాయిలో పనిచేస్తున్న క్లస్టర్ రిపోర్ట్ ఐఆర్పిలు కంప్యూటర్ ఆపరేటర్లు ఎంఐఎస్ కోఆర్డినేటర్స్ మేనేజర్స్ పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ కేజీబీవీ యుఆర్ఎ స్పెషల్ ఆఫీసర్ సిఆర్పి లు ఏఎన్ఎం లు అకౌంటెంట్ కంప్యూటర్ టీచర్స్ ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్స్ వంట మనుషులు వాచ్మెన్లు అటెండర్లు కేబీవీపీ టైప్4 నైట్ వాచ్మెన్లు డేటా ఎంట్రీ ఆపరేటర్లు టెక్నికల్ పర్సన్స్ ఆఫీస్ సబార్డినట్స్ వివిధ స్థాయిలో పనిచేస్తున్న ఇతర రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టులో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగాలు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం టైం స్కేల్ ను అమలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కృషి చేసిన సమగ్ర శిక్ష కేజీబీవీ యుఆర్ఎస్ కాంట్రాక్ట్ ఉద్యోగాలు మినిమం టైం స్కేల్ను అమలు చేసి ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష కేజీబీవీ యుఆర్ఎస్ ను విద్యాశాఖలో విలీనం చేసి కాంట్రాక్టు ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులందరికీ మినిమం టైమ్ స్కేల్ ను కనీస వేతనం అమలు చేయాలని సమగ్ర శిక్షణ పనిచేస్తున్న మహిళా కాంట్రా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజులు ప్రసూతి సెలవులు ఇవ్వాలని గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని నగదురహిత వైద్య సదుపాయం కల్పించాలని హెల్త్ కార్డుల సౌకర్యం కల్పించాలని విద్యాశాఖ చేపట్టే ప్రభుత్వ రంగాలు నియామకంలో వెయిటేజీ కల్పించాలని మరణించిన గాయపడిన కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ముఖ్యంగా భవిష్య నిధి(పిఎఫ్) సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని జిల్లా సమగ్ర శిక్ష డేటా ఎంట్రీ ఆపరేటర్ల సంఘం ఉపాధ్యక్షులు ఊదర మోహన్ కోరారు.

# కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి

## గడపగడపకూ కాంగ్రెస్.. ప్రచారంలో జెడ్పీ చైర్మన్ కోరం





**ఇల్లందు, ఆగస్టు 21 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య పేర్కొన్నారు. ఇల్లందు పట్టణ పరిధిలోని 16, 17, 18 వార్డులలో గడపడపకూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరం కనకయ్య 16వ వార్డు నందుగల షిరిడీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని 16,17,18 వార్డుల నందుగడపగడకూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించారు...రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టటం తథ్యమని, కేంద్రంలో రాహుల్ గాంధీ,రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో ఆడబిడ్డలకు 500రూపాయలకే వంట గ్యాస్, నిరుపేదలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలతో ఉచిత వైద్యం, సొంతింటి కల సాకారానికి ఐదులక్షల రూపాయలు, ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే నెలకు ఐదువేల రూపాయల ఫించన్, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళ, కల్లుగీత, చేనేత కార్మికులు, డయాలసిస్, ఎయిడ్స్,ఫైలేరియా,బాధితులకు నెలకు నాలుగు వేల రూపాయల ఫించన్ వంటి కార్యక్రమాలను గడపగడపకూ వెళ్ళి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డా డానియేలు, పట్టణ ప్రధాన కార్యదర్శి మహ్మద్ జాఫర్, మాజీ మున్సిపల్ చైర్మన్ యదల్లపల్లి అనసూర్య, మండల అధ్యక్షులు పులి సైదులు,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి,మైనారిటీ అధ్యక్షులు మసూద్, మున్సిపల్ కౌన్సిలర్ పత్తి స్వప్న ,ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీను, బీసీ సెల్ అధ్యక్షులు శంకర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు వీరూ,సీనియర్ నాయకులు ఈశ్వర్ గౌడ్, జీవీ భద్రం, ఐజాక్,చిన్నా శ్రీను,వెంకట నారాయణ, ఐ.ఎన్.టి.యూ.సీ మహబూబ్, సైదేమియా, మున్నా,రెడ్డి, మడుగు సాంబమూర్తి,బోళ్ళ సూర్యం,చిల్లా శ్రీనివాస రావు,నంద కిషోర్,ఆవుల సైదులు, ఇమామ్, సన్నాయిల సరస్వతి, సునిత,సువర్ణ,విజయ భారతి,అక్బర్, కౌశిక్,సర్పంచులు పాయం స్వాతి, పాయం లలిత,కల్తీ పద్మ,ఎంపీటీసీలు మండల రాము,పూనెం సురేందర్,ముక్తి కృష్ణ,తాటి బిక్షం,ఆముదాల ప్రసాద్,గుగ్లోత్ నాగార్జున,కాకాటి భార్గవ్, ఊరుగొండ ధనుంజయ్, బానోత్ శారద,సదానందం,రావూరి సతీష్,ప్రసన్న కుమార్ యాదవ్,బక్కతట్ల వెంకన్న,పాయం ఆంజనేయులు, గొడుగు వేణు,బానోత్ హరి సింగ్ నాయక్, పండు,తదితరులు పాల్గొన్నారు...



# ఆయుష్మాన్ భారత్ డిజిటల్ పోర్టల్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. మాలతి

**ఖమ్మం, ఆగస్టు 21(మనం బ్యూరో):** జిల్లాలో గల అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్ లు, స్కానింగ్ సెంటర్లు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. బి. మాలతి తెలిపారు. ఆయుష్మాన్ భారత్ పోర్టల్ పై జిల్లాలో పని చేయుచున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లకు తగిన శిక్షణ ఇచ్చామని, జిల్లాలో గల అన్ని ఆసుపత్రులు, ల్యాబ్ లు, స్కానింగ్ సెంటర్లు తమ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్, అడ్రస్ ప్రూఫ్, ఆసుపత్రి ఫోటో, ఆధార్ కార్డు, ఈ-మెయిల్ ఐడి, ఫోన్ నెంబర్ తో తగు కాపీలను తీసుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయం నందు సంప్రదించి తమ ఆసుపత్రి, ల్యాబ్, స్కానింగ్ సెంటర్లను తప్పని సరిగ్గా నమోదు చేసుకొని సంబంధిత ఐ.డి. నెంబర్ పొందాలని ఆమె అన్నారు. ఈ ప్రక్రియ మూడు రోజులలో పూర్తి చేసుకోవాలని ఆమె తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకోని ఆసుపత్రి, ల్యాబ్, స్కానింగ్ సెంటర్ల పై తగుచర్య తీసుకోనున్నట్లు ఆమె అన్నారు. జిల్లాలోని ఐఎంఏ బాధ్యత తీసుకొని ప్రతి ఒక్కరూ ఐ.డి. పొందేలా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి తెలిపారు.

# బీఆర్ఎస్ పాలకుల తీరును ఎండగడదాం...!

- తిరగబడదాం... తరిమికొడదాం నినాదంతో ప్రజల్లోకి..
- బీఆర్ఎస్ ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు వివరించే ప్రయత్నం
- సెప్టెంబర్ 15వరకు కొనసాగనున్న కార్యక్రమం
- ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఇందులో భాగస్వామ్యం అవ్వాలి
- విలేకరుల సమావేశంలో డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, నగర అధ్యక్షులు మహ్మద్ జావేద్



**ఖమ్మం, ఆగస్టు 21(మనం బ్యూరో) :** తిరగబడదాం... తరిమికొడదాం అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లి బీఆర్ఎస్ పాలకుల తీరును ఎండగడదాం అని ఇందులో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త భాగస్వామ్యం అవ్వాలని డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నర ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు వివరించే ప్రయత్నం చేయనున్నట్లు తెలిపారు. ధరల నియంత్రణలో విఫలం, రైతంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం ఇంకా అనేక రకాల హామీల అమలులో ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోవడం లాంటి అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు కార్పొరేట్ తరహాలో ఉన్నాయని మంత్రి హరీష్ రావు చెప్తాడని... కానీ ఆ పార్టీ అధినేత కేసీఆర్ కు గానీ వారి కుటుంబ సభ్యులకు గానీ ... అదేవిధంగా హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు కుటుంబీకులకు గానీ ఏదైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే దేశ, విదేశాలకు వైద్యం కోసం వెళ్లడంతో పాటు తెలంగాణలోకి కార్పొరేట్ ఆసుపత్రులలో ఎందుకు వైద్యం తీసుకుంటున్నారని ప్రశ్నించారు. కార్పొరేట్ తరహాలో వైద్యసేవలు అందిస్తున్నప్పుడు వీరు కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చికిత్స పొందవచ్చు కాదా...? అని దుయ్యబట్టారు. బడుగు, బలహీన వర్గాల వారిని మోసం చేసిన కేసీఆర్ ను మూడోసారి గద్దెను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎక్కించరాదని ఇందుకు మనమందరం కృషిచేయాలని పేర్కొన్నారు. ఈనెల 21 నుంచి వచ్చేనెల 15వరకు జరిగే ఈ ' తిరగబడదాం తరిమికొడదాం ' అనే కార్యక్రమాన్ని బూత్ లెవల్ నుంచి జిల్లా స్థాయి వరకు ఉ న్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, అభిమాని ప్రజలకు వివరించే ప్రయత్నం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో వీరితో పాటు ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఖిఇ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, నగర మైనారిటీ, సేవాదళ్ అధ్యక్షులు అబ్బాస్, గౌస్ మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులకు నామ శుభాకాంక్షలు

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపు
- సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు



**ఖమ్మం, ఆగస్ట్ 21(మనం బ్యూరో):** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో పార్టీ అభ్యర్థులుగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో ప్రకటించబడ్డ అభ్యర్థులకు బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం నుంచి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, వనమా వెంకటేశ్వరరావు ( కొత్తగూడెం ), సంద్ర వెంకట వీరయ్య ( సత్తుపల్లి), పాలేరు స్థానానికి కందాల ఉపేందర్ రెడ్డి, వైరాకు మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్, మధిర కు జడ్పీ చైర్మన్ కమల్ రాజు, ఇల్లందుకు హరిప్రియ నాయక్, పినపాక నుంచి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు , అశ్వారావుపేటకు మెచ్చ నాగేశ్వరరావు, భద్రాచలం స్థానానికి తెల్లం వెంకట్రావు అభ్యర్థిత్వాలను ఖరారు చేయడం పట్ల నామ హర్షం వ్యక్తం చేస్తూ , అభ్యర్థులకు నామ అభినందనలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ బంపర్ మెజార్టీతో విజయం సాధించి తీరుతుంద న్నారు.జిల్లాలో అన్ని స్థానాలు గెలిచి, సీఎం కేసీఆర్ కు బహుమతిగా ఇస్తామన్నారు. కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ఖాయమని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అద్భుత అభివృద్ధినే పార్టీ అభ్యర్థులను గెలిపిస్తుంద న్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో 10 కి 10 స్థానాలను బీఆర్ఎస్ పార్టీ సొంతం చేసుకుంటుందని నామ స్పష్టం చేశారు.

# రేగా కాంతారావు కి అభినందనలు తెలిపిన గోనెల నాని



**బూర్గంపహాడ్, ఆగస్టు 21 (మనం న్యూస్):** పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే రేగా కాంతారావు కి బూర్గంపహాడ్ మండల బిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు గోనెల నాని మండల నాయకులు తోకల సతీష్ కోట రమేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గోనెల నాని మాట్లాడుతూ తెలంగాణా ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పినపాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి స్థానాన్ని రేగా కాంతారావు కి కేటాయించడం చాలా ఆనందంకరం అన్నారు. రానున్న ఎన్నికల్లో బంపర్ మెజారిటీ తో రేగా కాంతారావు ను గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# 'వనమాకే ' కొత్తగూడెం టిక్కెట్

## – ఆనందంలో బిఆర్ఎస్ శ్రేణులు – వనమా అభిమానుల బైక్ ర్యాలీ





**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 21 (మనంప్రతినిధి):** ఎన్నో రోజులుగా ఉత్కంఠకు గురిచేసిన కొత్తగూడెం అధికార పార్టీ టికెట్ ను ఎట్టకేలకు మాజీ మంత్రి, కొత్తగూడెం ఎమ్మెల్యే సీనియర్ రాజకీయ నాయకులు వనమా వెంకటేశ్వరరావు దక్కించుకున్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాదులో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను స్వయంగా ప్రకటించారు. కొత్తగూడెం అధికార పార్టీ టికెట్ను వనమా వెంకటేశ్వరరావుకు కేటాయించిన సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు వనమా అభిమానులు ప్రజా ప్రతినిధులు బైక్ ర్యాలీ నిర్వహించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్ని అవాంతరాలు ఎదురైనా కొత్తగూడెం టికెట్ వనవాకే దక్కుతుందని తాము ముందు నుంచి చెబుతున్నామని, అదేవిధంగా కొత్తగూడెం బిఆర్ఎస్ టికెట్ వనమా దక్కించుకున్న నేపథ్యంలో వనమాను భారీ మెజార్టీతో గెలిపిస్తామని పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు తెలిపారు.సిట్టింగ్ ఎమ్మెల్యే వనమాకు టికెట్ కేటాయించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేసారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో టపాసులు కాలుస్తూ, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్న బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మి, ఎంపీపీ లు బాదవత్ శాంతి, భుక్యా సోనా, మార్కెట్ కమిటీ చైర్మన్ భుక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మృదుకర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా,వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచులు, డైరెక్టర్లు, వార్డు నెంబర్లు, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, ఉమర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంఎ రజాక్, బీమా శ్రీధర్, రావి రాంబాబు, యూసుఫ్, కంభంపాటి దుర్గాప్రసాద్, మసూద్ ,సుందర్ రాజ్, కొండా స్వామి, పరంజ్యోతి రావు, టీబీజీకేఎస్ రజాక్, కాపు కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, బోడ గణేష్, మాదా శ్రీరాములు, దాసరి నాగేశ్వరరావు, కాల్వ ప్రకాష్, దుర్గ, బొమ్మిడి శ్రీకాంత్, కన్నె, అచ్చ నాగరాజు, హమీద్, అశోక్, మున్నా, ఈశ్వర్, బాతావత్ శ్రీకాంత్, పూర్ణ, చల్లా శకుంతల, చల్లా భాస్కర్, 22వ వార్డు యాకూబ్, జానీ, కాళీ, ఇక్బాల్, పోకల నగేష్, గౌస్, ఆవునూరు చంద్రయ్య, కొయ్యాడా శీను, రాజేందర్, హుస్సేన్, టూ ఇంక్లైన్ అశోక్, వినోద్, రెహమాన్, సత్యనారాయణ (సంపు), డాబా నాగేశ్వరరావు, నగేష్, కరాటే శీను, రాజా, కుమారస్వామి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నీట్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి అభినందన



**ఇల్లందు, ఆగస్టు 21 (మనం న్యూస్) :** ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్ పరిక్ష ఫలితాలలో విజయం సాధించిన అరవింద్ నాయక్ ను ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరవింద్ నాయక్ సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని కోయగూడెం ఉపరితల గని నందు ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ ఇన్చార్జిగా విధులు నిర్వహించే భుక్యా నాగేశ్వరరావు కుమారుడు. వారు నీట్ ఫలితాలలో ఎస్టీ కేటగిరిలో 100 వ ర్యాంకు ఆల్ ఇండియా స్థాయిలో 22,384 వ ర్యాంకును సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. వారికీ ఎ.ఐ.ఐ.యం.ఎస్ రాయ్ పూర్ నందు సీట్ సాధించారు. వారికీ వారి కుటుంబ సభ్యులకు ఇల్లందు ఏరియా అధికారులు యూనియన్ నాయకులు అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ వోటు జియం మల్లారపు మల్లయ్య, రక్షణ అధికారి పంజాల శ్రీనివాసు, డిజియం పర్సనల్ జి.వి.మోహన్ రావు, ధనుంజయ రెడ్డి గుర్తింపు సంఘ ఉపాధ్యక్షుడు ఎస్, రంగనాథ్ ఉద్యోగులు నాగేశ్వరరావు, రవి, ఉపేందర్ పాల్గొన్నారు.

**సింగరేణి లో ఆగష్టు–24 న వాహనాల లక్కీ డ్రా నిర్వహణ**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా లోని జె.కె.5.ఓ.సి నందు నిర్వహణకు నాన్ ఎ.సి 3 టన్నుల ప్లాట్ఫామ్ ట్రక్కు కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 24వ తేదీన లక్కీ డ్రా నిర్వహించడం జరుగుతుందని, జూలై నెలలో టెండర్లు కోరుతూ ప్రకటన విడుదల చేసింది. అట్టి ప్రకటన ద్వారా టెండర్లు వేసిన వారి సమక్షంలో టెండర్ కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి జి.యం కార్యాలయం లో ఈ నెల 24 వ తేదీన సా.03.30 గంటలకు లక్కీ డ్రా నిర్వహించి టెండర్ దారులను ఎంపిక చేయడం జరుగుతుందని,కావున టెండర్లు వేసిన అభ్యర్థులందరూ సకాలంలో లక్కీ డ్రా నిర్వహణలో హాజరు కావాలని ఇల్లందు ఏరియా జి.యం జాన్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు.

# బాలల సాహస అవార్డుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 21 (మనంప్రతినిధి) :** దేశవ్యాప్తంగా బాలల రక్షణ కోసం కృషి చేసి , సాహసంతో ప్రాణానికి ప్రమాదం లేదా భౌతిక గాయం యొక్క ముప్పును ఎదుర్కొనే ఆకస్మిక నిస్వార్థ సేవ లేదా ధైర్యం మరియు సామాజిక చెడు / నేరానికి వ్యతిరేకంగా ధైర్యంగా వ్యవహరించిన బాల బాలికలు, స్వచ్ఛంద సంస్థలలో ఉన్న బాలబాలికలకు కోసం జాతీయ బాలల సాహస అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంక్షేమ శాఖ, మహిళా , శిశు , వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి ఎం సబిత ఒక ప్రకటనలో తెలిపారు . దరఖాస్తుదారుడు తమ అప్లికేషనును చదువుతున్న పాఠశాల ప్రిన్సిపాల్ / హెడ్మాస్టర్ లేదా పంచాయతీ అధిపతి / జిల్లా పరిషత్ ప్రెసిడెంట్ లేదా సేల్ కౌన్సిల్ ఫర్ చైల్ వెల్ఫేర్ జనరల్ సెక్రటరీ . కలెక్టర్ / డిఎం / గవర్నమెంట్ సమానమైన ర్యాంక్ సూపరింటెండెంట్ అధికారి, ప్రాంతం యొక్క పోలీసు లేదా ఉన్నత స్థాయి పోలీసు అధికాలతో సిఫార్సు చేయవలసి ఉంటుంది . అవార్డుల కోసం బాలలు సంఘటన జరిగిన తేదీన పిల్లల వయస్సు 6 సంవత్సరాల కంటే తక్కువ మరియు 18 సంవత్సరాల కంటే ఎక్కువ ఉండకూడదు . అవార్డును పొందేందుకు అర్హులైన బాలబాలికలు ఆన్ లైన్లో డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్ ఐ సి సి డబ్ల్యూ డాట్ సి ఓ డాట్ ఇన్ అనే వెబ్ సైట్ల లో దరఖాస్తును సమర్పించడానికి చివరి తేదీ అక్టోబర్ 15 అని ఎంపిక విధానం ఐ సి సి డబ్ల్యూ చే ఏర్పాటు చేయబడిన హై పవర్డ్ కమిటీ ద్వారా ఎంపిక చేయబడుతుందనో, ఈ వెబ్ సైట్ నందు దరఖాస్తును సమర్పించిన వారు , ఒక కాపీని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

# నియోజకవర్గానికి చేసిన అభివృద్ధే గెలిపిస్తుంది

## సీఎం కేసీఆర్,కేటీఆర్ కు కృతజ్ఞతలుః

## రేగా కాంతారావు, తెల్లం వెంకట్రావు



**మణుగూరు, ఆగస్టు 21 (మనం న్యూస్):** నియోజకవర్గానికి తాను చేసిన అభివృద్ధే తనను గెలిపిస్తుందని పినపాక ఎంఎల్ఏ రేగా కాంతారావు పేర్కొన్నారు. మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో భద్రాచలం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకటరావుతో కలిసి మాట్లాడారు. రానున్న ఎన్నికలలో పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్కు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భద్రాద్రి జిల్లా గడ్డపై గులాబీ జెండా ఎగరవేస్తామని అన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. విద్య, వైద్యం, విద్యుత్, వ్యవసాయం ఉపాధి రంగాలలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానన్నారు. ప్రతి మారుమూల గ్రామానికి సిసి రోడ్లు వేశానన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ నేతలకు వారు సూచించారు. పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించాలని వారు తెలియజేశారు.

# మణుగూరు కరాటే విద్యార్థుల ఉత్తమ ప్రతిభ



**మణుగూరు, ఆగస్టు 21 (మనం న్యూస్) :** ముంబైలో నిర్వహించే జాతీయ స్థాయి కరాటే పోటీలకు మణగురు విద్యార్థినులు ఎంపిక య్యారు. ఈనెల 27 ఆదివారం రోజున మహారాష్ట్రలోని ముంబైలో ప్రియదర్శిని ఇందిరాగాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు పునాకోష్ చీటీ ఖాన్ కరాటే సంఘం ఆధ్వర్యంలో షిహాన్ గణేష్ వార్గజి నిర్వహిస్తున్న జాతీయస్థాయి కరాటే పోటీలకు మణుగూరు ఘటీకాన్ కరాట్ సంస్థ సెన్సాయి కానివల్ల పద్మ శిక్షణలో ఎమ్. పల్లవి తండ్రి శ్రీనివాస్, టి. యామిని తండ్రి. అనిల్ కుమార్ బ్లాక్బెల్ట్ విద్యార్థినిలు ఎంపిక అయ్యారని ఇండియా చీఫ్ ఇ ఇన్స్ట్రక్టర్ కియాషి రచ్చ శ్రీను బాబు బ్లాక్ బెల్ట్ ఏడవ డిగ్రీ జపాన్ డిప్లొమా తెలియచేశారు. ఈ టోర్నమెంట్కు ఇంటర్నేషనల్ గ్రాండ్ మాస్టర్ హన్సి. కెవిన్ జపాన్ ముఖ్య అతిథిగా సిన పునకోషి సుమన్ వస్తున్నారని తెలిపారు. ముంబై నేషనల్కు ఎంపికైన విద్యార్థులకు పట్టణ ప్రముఖులు, స్కూల్ ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

# కాంగ్రెస్ ఇల్లందు అసెంబ్లీ టికెట్ కోరుతూ దరఖాస్తు చేసుకున్న చీమల వెంకటేశ్వర్లు



**ఇల్లందు, ఆగస్టు 21 (మనం న్యూస్):** ఇల్లందు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సోమవారం గాంధీభవన్ లో భద్రాద్రి, మహబూబాబాద్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోదెం వీరయ్య,జెన్నారెడ్డి భరత్ చంద్ రెడ్డి చేతుల మీదుగా చీమల వెంకటేశ్వర్లు దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఎ బ్లాక్ అధ్యక్షులు యం ఎ జలిల్, ఇల్లందు మండల,టౌన్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు,దొడ్డా డానియల్,గార్ల మండల పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు,ఇల్లందు మండల కార్యనిర్వాహక అధ్యక్షులు ఎట్టి హరిక్రిష్ణ,ఇల్లందు మండల ప్రధాన కార్యదర్శి పూనెం శ్రీ రాములు,ఇల్లందు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫక్రుద్దిన్, టౌన్ నాయకులు తాళ్ళపల్లి ఈశ్వర్ గౌడ్, బయ్యారం మండల యూత్ అధ్యక్షులు చాట్ల సంపత్, నాయకులు మధుకర్ రాజు, భుక్యా వీరన్న, బానోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు కాంగ్రెస్ కోసం డాక్టర్ రవి దరఖాస్తు



**ఇల్లందు, ఆగస్టు 21(మనం న్యూస్) :** కాంగ్రెస్ నుండి ఇల్లందు నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి అభ్యర్థిత్వం కోసం ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులుడాక్టర్ .జి .రవి సోమ వారం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు గాంధీభవన్లో దరఖాస్తు అందచేశారు.

# చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా

## – నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ డాక్టర్ వినీత్ జి



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 21( మనం ప్రతినిధి):** జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం జిల్లా పోలీసు అధికారులతో ఎస్పీ డాక్టర్ వినీత్ జి నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి భాదితులకు న్యాయం చేకూర్చే విధంగా పోలీసు అధికారులందరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్ ద్వారా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. గంజాయి రవాణా, మట్కా,బెట్టింగ్ లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవస్తీకృత నేరాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ముందస్తుగా వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. షీ టీమ్స్ ఆవశ్యకత గురించి జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలియజేసారు. స్థానికంగా పోలీస్ అధికారులు తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని నిరంతరం సందర్శిస్తూ ఉండాలని, ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టి పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింతగా పెంచాలని కోరారు.వర్టికల్స్ వారీగా విధులలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు,సిబ్బందికి ప్రసంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, డిఎస్పీలు వెంకటేష్, రమణ మూర్తి, రాఘవేంద్రరావు, రెహమాన్, మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మద్యం దుకాణాల కేటాయింపు





**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 21 (మనంప్రతినిధి) :** మద్యం దుకాణాలు కేటాయింపు ప్రక్రియను లాటరీ పద్ధతిలో పారదర్శకంగా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక తెలిపారు. సోమవారం జెన్ కో కాలనిలోని భద్రాద్రి ఆడిటోరియంలో జిల్లా ఆబ్కారీ శాఖ ఆధ్వర్యంలో 88 దుకాణాలు కేటాయింపుకు నిర్వహించిన లాటరీ ప్రక్రియలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఆబ్కారీ శాఖ ఆగస్టు 4 తేదీ నుండి 18వ తేదీ వరకు మద్యం దుకాణాలు ఏర్పాటుకు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 88 మద్యం దుకాణాలకు గాను 5057 మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. దరఖాస్తు దారుల సమక్షంలో లాటరీ ప్రక్రియ అత్యంత భద్రత నడుమ, ప్రక్రియ ఆసాంతం వీడియో చేసినట్లు చెప్పారు. దరఖాస్తు దారులు వేక్షించేందుకు వీలుగా ఎల్ఈడీ టివి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, రద్దీ నియంత్రణకు ముందస్తుగా పాసులు జారీ చేసినట్లు చెప్పారు. పటిష్టమైన బందోబస్తు మధ్య ప్రశాంత వాతావరణంలో లాటరీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో మొత్తం 88 మద్యం షాపులకు మొత్తం 5057 దరఖాస్తులు రాగా, ప్రభుత్వానికి 1001 కోట్ల రూపాయలకు పైగా ఆదాయం లభించింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆబ్కారీ డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, జిల్లా ఆబ్కారీ అధికారి జానయ్య, ఆబ్కారీ సిఐలు, ఎసైలు పాల్గొన్నారు

# అత్యధిక కేసుల పరిష్కారం కోసం కృషి చేయండి

## –జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్

## – జాతీయ లోక్ అదాలత్ పై పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 21 (మనంప్రతినిధి) :** సెప్టెంబర్ 9న జరగనున్న జాతీయ లోక్అదాలత్ ను విజయవంతం చేయాలని సోమవారం జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాలుల లో పోలీస్ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వసంత్ పాటిల్ అన్నారు. రాజీ కకాదగిన పెండింగ్ క్రిమినల్ కేసులు మరియు ఇ –పిటి కేసుల వివరాలను ఠాణాల వారిగ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి అందరు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ సారి జరిగే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులను పరిష్కరించడం ద్వారా జిల్లాను ఉన్నత స్థానంలో తీసుకురావడం కోసం పోలీస్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఏ.నీరజ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి. రామారావు, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ.సుచరిత, కొత్తగూడెం డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్, పి.పి ఆర్ విజయ్ కుమార్, నాగిరెడ్డి, పీవీడీ లక్ష్మి, ఎ పీపీ లు విశ్వశాంతి, లావణ్య, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, డిప్యూటీ కౌన్సిల్ నిరంజన్ రావు, అసిస్టెంట్ కౌన్సిల్ జ్యోతి విశ్వకర్మ, నాగ స్రవంతి , కొత్తగూడెం కోర్టు పరిధిలో ఉన్న పోలీస్ అధికారులు, ఎ.వో అనిత వాణి, లైజన్ ఆఫీసర్ వీరబాబు,హరగోపాల్ కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# తహశీల్దార్ చిట్టెంపల్లి స్వామికి మున్నూరు కాపు సంఘ సభ్యుల సన్మానం



**మధిర,ఆగస్ట్21(మనం న్యూస్):** మధిర తాసిల్దార్ కార్యాలయం లో ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు ఆళ్ల కృష్ణ ఆధ్వర్యంలో మధిర ఎమ్మార్వో గా నూతన బాధ్యతలు స్వీకరించిన చిట్టెంపల్లి స్వామి ని మర్యాద పూర్వకంగా కలిసి వారిని ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన మున్నూరు కాపు నాయకులు వివిధ హోదాల్లో ఉన్న మున్నూరు కాపులు పాల్గొని మధిర ఎమ్మార్వో చిట్టెంపల్లి స్వామి కి శాలువా , పుష్పగుచ్చాలు తో అభినందించారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ అధ్యక్షుడు నీలం వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు,పట్టణ కార్యదర్శి దేవిశెట్టి కృష్ణ, సూరంశెట్టి కిషోర్, పులిబండ్ల చిట్టిబాబు, కొఠారి రాఘవ, తోగరు ఓంకార్ యన్నం శెట్టి అప్పారావు యన్నం కోటేశ్వరరావు శ్రీపాల శెట్టి వెంకట్రావు మిరియాల సీతారామయ్య తిరువేదల వెంకటేశ్వరరావు రామిశెట్టి నాగేశ్వరరావు తోట సాయి, నీలం అనమయ్య, ఆది వెంకటేశ్వరరావు( పెద్దబ్బాయి), చెన్నం స్వామి అన్నెం మురళి కాశీనా నాగభూషణం ,ఆళ్ల శ్రీను ,గూడెల్లి నారాయణ ఆకుల స్వామి ,దేశెట్టి రంగయ్య, దేశెట్టి జగ్గయ్య, గాజుల నాగేశ్వరరావు, ధనిశెట్టి సంపత్ కుమార్, చిన్నం మణికంఠ ,బియ్యవరపు రామకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

# మదన్ లాల్ కు ఎమ్మెల్యే టికెట్ పట్ల హర్షం



**ఏన్కూరు, ఆగస్టు 21(మనం న్యూస్):** వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ కు అధిష్టానం బిఆర్ఎస్ టికెట్ ప్రకటించడం పట్ల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు. స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జడ్పిటిసి బాదావత్ బుజ్జి మాట్లాడుతూ.. వైరా నియోజకవర్గంలో మదన్ లాల్ గెలుపునకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశా కమిటి సభ్యులు బాదావత్ బాలాజీ, ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, యంద్రాతి మోహన్ రావు, చీటి కోటేశ్వరరావు, ఏరువ నవీన్, పూర్ణకంటి నాగరాజు, అజ్మీరా రైలు, కృష్ణ, శంకర్, రాజు, బాజీ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య సినిమాకుసహకరించాలి

## సినిమా డైరెక్టర్ సేనాపతి



**తిరుమలాయపాలెం, ఆగస్టు 21 (మనం న్యూస్):** దొడ్డి కొమరయ్య సినిమా డైరెక్టర్ ఎం సేనాపతి మాట్లాడుతూ తాను తీయబోయే దొడ్డి కొమరయ్య సినిమా గురించి వివరించారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శీను .మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య .ఇలాంటి సినిమా జీవితం చరిత్ర ఈరోజు సమాజానికి చాలా మంచిదని అని గద్దర్కి, జహీర్ అలీ ఖాన్కి పూలమాల వేశారు. మట్టి ప్రసాదు మాట్లాడుతూ ఈ సినిమాని అందరూ సక్సెస్ చేయాలని కోరుకుంటున్నానన్నారు.

# టీపీయూఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా కాలసాని



**మణుగూరు, ఆగస్టు 21 (మనం న్యూస్):** పినపాక నియోజకవర్గం టీ పీయూ ఎస్ (తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పినపాక మండలంలోని తోగ్గూడెం గ్రామానికి చెందిన కాలసాని సంజయ్ రెడ్డి నీ నియమిస్తూ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సామా వెంకట్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు మియాపురం నాగేశ్వర్ ఈ మేరకు సోమవారం హైదరాబాద్ లోని మాదాపూర్ కార్యాలయంలో ఉత్తర్వులు అందజేశారు. అనంతరం సంజయ్ రెడ్డి మాట్లాడుతూ తన కృషి ని గుర్తించి, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన అద్యక్షుడు సామా వెంకట్ రెడ్డి, మియాపురం నాగేశ్వర్, అసోసియేట్ ప్రెసిడెంట్ రామ్ గోపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గులారి శ్రీనివాస్, మహేందర్, జనరల్ సెక్రటరీ శోభన్ రెడ్డి, కో– ఆర్డినేటర్ రామకృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సంఘం ప్రధాన కార్యదర్శి వై. శోభన్ రెడ్డి, అడ్వైసర్ రవితేజ రెడ్డి, సభ్యులు పెద్దపల్లి శ్రావణ్ కుమార్, గూడూరు మధన్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాలో 9,28,983 మంది ఓటర్లు

## – జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక – ఓటర్ల ముసాయిదా విడుదల



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 21 (మనంప్రతినిధి):** సోమవారం జిల్లా ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక. ముసాయిదా ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియచేయలని సూచించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలైన పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం నియోజక వర్గాలలో మొత్తం 928983 మంది ఓటర్లున్నట్లు చెప్పారు. వీరిలో పురుషులు 454286 మంది, స్త్రీలు 474663 మంది, థర్డ్ జండర్స్ 34 మంది, ఎన్నారైలు 42 మంది, సర్వీస్ ఓటర్లు 731 మంది ఉన్నట్లు చెప్పారు.ముసాయిదా ఓటరు జాభితాను ప్రతి ఓటరు పరిశీలించి అబ్యాఅంతరాలు, తప్పోప్పుల సవరణ, లిస్టులో ఉన్నటు వంటి పేర్లపై ఆక్షేపణలు తెలపడానికి సెప్టెంబర్ 19 వరకు గడువు ఉన్నట్లు చెప్పారు. నిర్దేశించిన సమయంలోగా వచ్చిన ఆక్షేపణలను విచారణ నిర్వహించి సెప్టెంబర్ 28 వరకు పూర్తి చేసి అక్టోబర్ 4న తుది ఓటరు జాబితాను ప్రకటించడం జరుగుతందని తెలిపారు. సోమవారం జారీ చేసిన ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించినూతన ఓటరు నమోదుకు ఫారం-6, తప్పోప్పుల సవరణకు ఫారం-8, ఓటరు జాబితాలోని పేర్ల పై ఆక్షేపణలు, వలస వెళ్లిన, మరణించిన వారి వివరాలు తెలపడానికి ఫారం-7 ను వినియోగించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక..గ్రామసభల ద్వారానే చేయాలి

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవి రెడ్డి



**తిరుమలాయపాలెం, ఆగస్టు 21(మనం న్యూస్) :** గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల ద్వారానే పారదర్శకంగా జరపాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవి రెడ్డి ఓ ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన 9 సంవత్సరాల కాలంలో పేదలకు పక్కా ఇల్లు మంజూరు చేయాలని ఇప్పటి వరకు అనిపించని బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నికల సమయం దగ్గర పడుతున్న సందర్భంగా ఓటర్లను ప్రభావితం చేసే విధంగా వారి చర్యలు ఉన్నాయని అన్నారు. అదేవిధంగా బడ్జెట్లో ఈ పథకానికి నిధులు కేటాయించకుండా గ్రామాలలో గృహ లక్ష్మి ద్వారా ఇండ్ల నిర్మాణం జరుగుతాయని అబద్ధపు ప్రచారం చేస్తూ ప్రజల్ని గందరగోళానికి గురి చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన నియమావళి ప్రకారం రేషన్ కార్డు తప్పనిసరి చేయడం జరిగింది కానీ గత నాలుగు సంవత్సరాలుగా రేషన్ కార్డులు మంజూరు చేయలేదని రేషన్ కార్డు లేని కుటుంబాల పరిస్థితి ఏమిటి అని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకునే ముందు అన్ని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఇతవు పలికారు.గత ప్రభుత్వాలు ఎలాంటి ప్రజా సంక్షేమ పథకాలను నైనా గ్రామసభల ద్వారానే ఎంపిక జరిగేవని కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం దానికి విరుద్ధంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. గత ఎన్నికల ముందు రెండు పడకల ఇల్లు నిర్మించుకోవడానికి పత్రాలు ఇచ్చి ఇప్పటివరకు నిర్మించి ఇచ్చిన దాఖలు లేవని ఎన్నికల ముందు హడావుడి చేయడమే అని విమర్శించారు. ఎన్నికల ముందు అధికారులను లబ్ధిదారులను ఎంపిక చేస్తామని గ్రామాలలో తిప్పడం అంటేనే వారి దివాలా కోరు తనానికి నిదర్శనం అని అన్నారు

# అన్ని వర్గాలను మోసం చేస్తున్న కేసీఆర్

## – పొంగులేటి సుధాకర్ రెడ్డి – ఏన్కూరులో ప్రవాస ఎమ్మెల్యే యోజన



**ఏన్కూరు, ఆగస్టు 21(మనం న్యూస్):** బూటకపు వాగ్దానాలతో పూటకొక పథకాల పేర్లతో రాష్ట్ర ప్రజలను సీఎం కేసీఆర్ మభ్యపెడుతున్నారని బిజెపి ఎమ్మెల్యే కేదార్ నాయక్, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి మండిపడ్డారు. మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు నల్లబోతుల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రవాసి ఎమ్మెల్యే యోజన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అప్రజాస్వామిక, అవినీతి కుటుంబ పరిపాలన కొనసాగుతుందని, స్కాములు, కమిషన్ల పేరిట తెలంగాణ సొమ్మును కొల్లగొట్టారని, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు గాలికి వదిలేస్తూ కొత్త పథకాల పేరిట బీఆర్ఎస్ పార్టీ పైన ఉన్న వ్యతిరేకతను దారిమలుస్తున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో భారతదేశం అభివృద్ధి మార్గంలో పయనిస్తుందని, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు తూచా తప్పకుండా అమలు చేస్తూ, బడుగు, బలహీన వర్గాలకు ఆసటగా బాసటగా బిజెపి కేంద్ర సర్కార్ నిలుస్తుందని కొనియాడారు. మండల పోలింగ్ బూత్ శక్తి కేంద్ర ఇంఛార్జ్, సోషల్ మీడియా సమావేశాల్లో తెలంగాణలో బిజెపి రావడానికి అనుకూల వాతావరణము ఉందని, కార్యకర్తలు అందరూ సంఘటితశక్తిగా పోరాడి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. అనంతరం మండల పరిధిలోని కొత్త మేడేపల్లి ఆదివాసి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని వాస్తవిక సమస్యలను పరిశీలించి, సమగ్ర సమాచారంతో ఢిల్లీ స్థాయి నాయకులకు చేరవేస్తానని కేదార్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరి నాగేశ్వరరావు, నాయకులు నరుకుళ వెంకటేశ్వర్లు, దుద్దుకూరి కార్తీక్, గుగులోత్ శశి కిరణ్, ఈసం రమేష్, రెంటపల్లి నారాయణ, బొల్లి వెంకటేశ్వర్లు, దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సంరక్షణ వారసుల బాధ్యతే

## సివిల్ జడ్జ్ కార్తీక్ రెడ్డి



**మధిర,ఆగస్ట్21(మనం న్యూస్):** తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారి వారసుగ్లే వహించాలని ఈ విషయంలో ఎవరికైనా సమస్య ఉంటే ట్రిబ్యునల్ అధికారి అయిన ఆర్డీవో కి దరఖాస్తు చేసుకోవాలని మధిర జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్ రెడ్డి ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవ సందర్భంగా మధిర విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో జరిగిన సమావేశంలో సూచించారు.ఆస్తులు పిల్లల పేరాసేటప్పుడు తమ పోషణ బాధ్యత వహించితేనే పిల్లలకు ఆస్తి పై హక్కు ఉంటుందని నిబంధన తప్పక విధించాలని తెలిపారు. ఆట్లు కానీ ఎడల సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశం ఉన్నదని తగు జాగ్రత్తలు గైకొనాలని సూచించారు.మధిర మండల రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు పారుపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ సీనియర్ సిటిజన్ కాన్ఫెడరెషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవరపు నాగేశ్వరరావు పాల్గొని వయోవృద్ధుల, తల్లిదండ్రుల సంరక్షణ చట్టం 2007ను సెక్షన్ల వారీగా వివరించారు. హాజరైన వయోవృద్ధుల సందేహాలను తీర్చారు. ఈ కార్యక్రమంలో పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాదు, అబ్రహం, ఇరుకుల్ల లక్ష్మీనరసింహారావు, సముద్రాల లక్ష్మీపతిరావు, కే ప్రభాకర్ రావు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సంస్థ బాధ్యులు కుంచం కృష్ణారావు, కోట వెంకట్, పెన్షనర్స్ సంఘ సభ్యులు, వయో వృద్ధులు, పాల్గొన్నారు.

# సండ్ర అభ్యర్థిత్వం పట్ల హర్షం

## బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు





**సత్తుపల్లి టౌన్, ఆగస్టు 21 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్న ఎన్నికల్లో సత్తుపల్లి బిఆర్ఎస్ పార్టీ శాసనసభ అభ్యర్థిగా ఎమ్మెల్యే సండ్ర ను ప్రకటించడం పై సత్తుపల్లి నియోజకవర్గ కార్యకర్తలలో జోష్ పెరిగింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సత్తుపల్లిలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం అధికార బారాస మొదటి లిస్టును అధినేత కేసిఆర్ ప్రకటించగానే సత్తుపల్లిలో గులాబీ పార్టీ సంబరాలు మిన్నంటాయి. సత్తుపల్లి కేంద్రంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేసి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. హట్రిక్ సీఎంగా కెసిఆర్ ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని, సత్తుపల్లిలో ఎగిరేది గులాబీ జెండా మాత్రమే అన్నారు. ప్రతిపక్షాల మాయమాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ముచ్చటగా మూడోసారి కెసిఆర్ నాయకత్వంలో విజయం సాధిస్తామని ప్రతిపక్షాలు ఓటమి చెందుతాయన్నారు.ఇప్పటికే హ్యాట్రిక్ ఎమ్మెల్యే గా పేరున్న సండ్ర ఈ సారి అత్యధిక మెజారిటీ తో గెలుపొంది అసెంబ్లీ లో అడుగుపెడతారని ఆశాభావం వ్యక్తంచేశారు. సంబరాల్లో గులాబీ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కమలరాజుకు ఘన స్వాగతం...



**మధిర,ఆగస్ట్21(మనం న్యూస్):** మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా లింగాల కమల రాజు పేరును సీఎం కేసీఆర్ ప్రకటించిన తరువాత మధిర విచ్చేసిన సందర్భంలో లింగాల కమల్ రాజుకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలైన పట్టువీడని విక్రమార్కులా.. ఖమ్మం జిల్లా జడ్పీ చైర్మన్ ఎన్నికై తన ప్రయాణాన్ని ప్రజల మధ్య సాగిస్తున్న లింగాల కమల రాజుకు మరోసారి మధిర ఎమ్మెల్యే టికెట్ను బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రకటించటం ఎంతో సంతోషకరం గా ఉందని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు వర్షం వ్యక్తం చేశాయి.ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎమ్మెల్యే టికెట్ ను ప్రకటించిన సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అండ, నాయకుల కార్యకర్తల ప్రజల ఆశీర్వాదంతో మధిర నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని సీఎం కేసీఆర్ కి కానుకగా ఇస్తానని ఈ సందర్భంగా లింగాల కమల రాజు అన్నారు.

## మెచ్చా నాగేశ్వరరావుకి టికెట్ కేటాయించడంతో సంబరాలు





**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 21(మనం న్యూస్):** అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మెచ్చా నాగేశ్వరరావుని ప్రకటించడం పట్ల మండల శ్రేణులు, నాయకులు, బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి, సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు, ఎంపీపీ సున్నం లలిత, కొత్తూరు వెంకటేశ్వరరావు, చల్లా రాంబాబు, ముద్రగడ శ్రీనివాసరావు పుల్లారావు, ఏపుచ్చకాయల నర్సిరెడ్డి,చెన్నారెడ్డి, వడ్డే సత్యం,కొండేటి రంగారావు, నరసింహారావు,చల్లా నాగేశ్వరరావు, పానుగంటి రాఘవులు, బాణావత్ వెంకన్న, షేక్ షరాబుద్దిన్, షేక్ పాషా, యాదల జమలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రేగా కాంతారావు కి అభినందనలు తెలిపిన నేతలు



**బూర్గంపహాడ్, ఆగస్టు 21 (మనం న్యూస్):** పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా రేగా కాంతారావు కి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు టికెట్ కేటాయించడంతో పలువురు నేతలు అభినందనలు తెలిపారు. ఆనందంతో చిందులు వేసి డప్పుల చప్పుల్లు తో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మండల నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గానికి కాంతారావు చేసిన అభివృద్ధి, వరద బాధితులకు సహాయక చర్యలు, ప్రజలందరినీ సమాన దృష్టితో చూసి ప్రభుత్వం ఇస్తున్న పథకాలను అందరికీ అందేలా చేసిన విషయాల వల్ల టికెట్ దక్కిందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి ఎంఎల్ఏగా గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ శ్రీలత, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు మండల నాయకులు కామిరెడ్డి రామకొండారెడ్డి, మేకల సతీష్, చుక్కపల్లి బాలాజీ సారాపాక టౌన్ వైస్ ప్రెసిడెంట్ చట్టు ఆంజనేయులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిసి కుల వృత్తిదారులకు పూర్వ వైభవం

### బీసీ బంధు దేశానికే ఆదర్శం



**మణుగూరు, ఆగస్టు 21 (మనం న్యూస్) :** బిసి కుల వృత్తిదారులకు పూర్వ వైభవం తెచ్చేందుకు కేసీఆర్ తపన పడుతున్నారని, బిసి బంధు దేశానికే ఆదర్శమని ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు పేర్కొన్నారు. మణుగూరు మండలం లోని వాసవి నగర్ గిరిజన భవన్ నందు బీసీ కుల వృత్తుల ఆర్థిక సహాయం పథకంలో భాగంగా పినపాక నియోజకవర్గం చెందిన 300 మంది లబ్ధిదారులకు లక్ష రూపాయలు చొప్పున 3 కోట్ల రూపాయల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ కుల వృత్తులకు ప్రాణం పోయేడానికే సీఎం కేసీఆర్ ఆర్థిక భరోసా ఇస్తున్నారని బీసీలకు లక్ష రూపాయల సాయం అనేది నిరంతరంగ కొనసాగుతున్నదని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా బీసీలకు లక్ష సాయం పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. బీసీ బంధు పథకం దేశానికే ఆదర్శమని అన్నారు. అన్ని వర్గాల వారి అభ్యున్నతికి సీఎం కేసీఆర్ పాటుపడుతున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించినందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని చెప్పారు.దళిత బంధు గృహలక్ష్మి పథకాలకు దరఖాస్తులు నిరంతరం ప్రక్రియ అని ప్రజలు ఆందోళన చెందవద్దని తెలిపారు.

# కేసీఆర్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం

### ఎంఎల్ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి



**కూసుమంచి, ఆగస్టు 21(మనం న్యూస్):** ఖచ్చితంగా కలిసి కట్టుగా పనిచేసి కేసీఆర్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. కూసుమంచిలోని తన క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఏ విలేకర్లతో మాట్లాడారు. పాలేరు నుంచి వేరేవాళ్ళు కూడా టిక్కెట్ ఆశించారు, ప్రజాస్వామ్యం లో ఇవన్నీ మాములేనని అన్నారు. నాకు ఎవరి మీద అసంతృప్తి, బాధ గానీ లేదని అన్నారు. తుమ్మల నాగేశ్వరరావు కూడా టిక్కెట్ ఆశించారని, ఆయన తో కూడా కొంతమంది ఉన్నారని, వారందరినీ అందరినీ కలుపుకుని పోతానని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పుడూ చెప్తారు, ఎన్నికల వరకే పార్టీలు, తరువాత ప్రజలంతా మనవాళ్లే అని, ఆ విధంగా నడుకుకుంటానని అన్నారు. నాలుగున్నర సంవత్సరాలు గా చూస్తున్నారని, తనకు సాధ్యమైనంత వరకు అందరికి మంచి చేయాలనే కోరుకుంటానని అన్నారు. రానున్న ఎన్నికల్లో పాలేరు ప్రజలందరూ ఒకసారి ఆలోచించి మంచి మనసుతో తనను దీవించాలని కోరారు. ఎక్కడెక్కడ వారో వస్తారు, ఏవేవో మాట్లాడుతారు, అవన్నీ సాధారణం. నిజంగా మీకోసం ఆలోచించే వారెవరో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. మీకు మరో ఐదేళ్ల మరింత మెరుగైన సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, కూసుమంచి కల్లూరు గూడెం సొసైటీ చైర్మన్ వాసనశెట్టి వెంకటేశ్వరు, కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాసరావు, అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, తిప్పని అలివేలమ్మ, బజారు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చాట్ల పరుశురాం. సోషల్ మీడియా అధ్యక్షుడు బాలకృష్ణ , వివిధ గ్రామాల సర్పంచులు .ఎంపీటీసీలు .పార్టీ ముఖ్య నాయకులు. కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కందాల ఉపేందర్ రెడ్డికి అభి నందనలు తెలిపారు.

## మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు భూక్యా వీరభద్రం




**తిరుమలాయపాలెం, ఆగస్టు 21 (మనం న్యూస్):** ఖమ్మం జిల్లాలో మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించి వారిని వారి కుటుంబాలను ఆదుకోవాలని గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు భూక్యా వీరభద్రం తెలిపారు. మిషన్ భగీరథ కార్మికులకు రాష్ట్రవ్యాప్తంగా జిఓ 60 అమలు చేయాలని, థర్డ్ పార్టీ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్లో ఉన్న నాలుగు సంవత్సరాల బోనస్ ను వెంటనే ఇవ్వాలని, వారాంతపు సెలవులు, పండుగ సెలవులు ఇవ్వాలని, ప్రతినెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని, ఈపీఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా చెల్లించాలని తదితర డిమాండ్లతో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు భూక్య వీరభద్రం ప్రసంగించారు. ఈ దీక్షలో మిషన్ భగీరథ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అన్నం వెంకయ్య, ప్రధాన కార్యదర్శి పాపగంటి రాంబాబు, పల్ల మధుసూదన్ రెడ్డి, జక్కుల యాదగిరి, అబ్బురి రవి, నాగేశ్వరరావు, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ వైర్ వితరణ చేసిన బిజెపి నాయకులు

### -- అస్తవ్యస్తంగా పాఠశాల పరిస్థితి

### -- అధికారుల దృష్టి సారించాలి

**కారేపల్లి రూరల్, ఆగస్టు21 (మనం న్యూస్):** పాఠశాలలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు తీర్చేందుకు సోమవారం మండల బిజెపి నాయకులు మండల పరిధిలోని మాదారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు విద్యుత్ వైరుని వితరణగా అందచేశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి కొండపల్లి ప్రదీప్ మాట్లాడుతూ పాఠశాలకు విద్యుత్ సరఫరా చేసే వైరు పాడైపోవడంతో విద్యుత్ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ విషయాన్ని గమనించి పాఠశాలకు 4000 రూపాయల వ్యయంతో వైరు అందజేసినట్లు పేర్కొన్నారు. పాఠశాల ఆవరణ అస్తవ్యస్తంగా ఉందని ఎక్కడ చూసినా మురికిగుంటలు ఏర్పడి, అపరిశుభ్ర వాతావరణం నెలకొందన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ సరిగా పట్టించుకోక పోవడంతో పాఠశాల ఈ విధంగా తయారైందని, అధికారులు స్పందించి పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్ మండల ఉపాధ్యక్షులు ఈసం భాస్కర్, బూత్ ఏజెంట్ చీమల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## పినపాక కాంగ్రెస్ అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న కాటిబోయిన

**మణుగూరు, ఆగస్టు 21 (మనం న్యూస్) :** కాంగ్రెస్ పినపాక నియోజక వర్గం అభ్యర్థిగా నియోజకవర్గ నాయకులు కాటిబోయిన నాగేశ్వరరావు గాంధీభవన్లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థి గా అవకాశం ఇస్తే ఎమ్మెల్యే గా గెలిచి ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలోనియోజక వర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్ రెడ్డి, మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, మహిళా కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షులు బర్ల నాగమణి, మహిళా నాయకురాలు సుగుణ, మండల ఉపాధ్యక్షులు కలబోయిన మధవరావు,కలబోయిన నర్సింహారావు, కలబోయిన నాగరాజు, కాలబోయిన వంశీ, కలబోయిన నాగరాజు తదితరుల పాల్గొన్నారు.

# రెడ్యానాయక్‌కు డోర్నకల్ అసెంబ్లీ సీటు రావడం పట్ల హర్షం

## –బీఆర్‌యస్ కార్యకర్తల్లో ఆనందోత్సాహం





**దంతాలపల్లి, ఆగష్టు 21(మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలో బిఆర్‌యస్ అభ్యర్థిగా ప్రస్తుత స్థానిక శాసన సభ్యులు డి యస్ రెడ్యానాయక్ కు కెసిఆర్ టికెట్ ఖరారు చేయడంతో పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు మిన్నంటాయి. శాసనసభ్యులుగా ఆరు సార్లుగా గెలుపొంది మంత్రిగా అనుభవం గల పెద్దనాయకుడిగా అందరూ ఊహించినట్లు గానే మరోసారి రెడ్యానాయక్‌కు టికెట్ ఇవ్వడం పట్ల బిఆర్ యస్ కార్యకర్తల్లో ఆనందం నెలకొంది. నియోజక వర్గంలో ప్రజలు ముఖ్య నాయకులు ఆంనదోత్సవాలు జరుపు కున్నారు. మహబూబాద్ జిల్లాలో డోర్నకల్ ఎస్టీ రిజర్వుడ్ కావడంతో ఈ ప్రాంతం లోని చిన్న గూడూరు మండలం ఉగ్గంపల్లి లో మచ్చ్య తండాలో నివాసం ఉంటూ ఈ ప్రాంత ప్రజల సమస్యలను, ఆయా అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు తెలుసు కుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధికి రెడ్యానాయక్ కృషి చేస్తున్నారు. మారుమూల తండాలను గ్రామ పంచాయితీలు చేయించారు. అలాగే నియోనికవర్గం లో తాగునీరు, విద్యుత్ సౌకర్యం, అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టారు. అనేక అభివృద్ధి పనులు చేస్తున్నందున కేసీఆర్ మరోసారి డోర్నకల్ టికెట్ కల్పించారు. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ ఈ ప్రాంతం లో అబివృద్ధి పనులు చేసినందుకు ముఖ్యమంత్రి కే సీఆర్ గుర్తించి నాకు టికెట్ ఇచ్చినందున ప్రజలు మరోసారి తనకు ఓటు వేయాలని కోరారు. ఈ మేరకు దంతాలపల్లి లో రెడ్యానాయక్‌ను జెడ్పి వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి,పిఏ సియస్ సంపేట రాము,రైతు కో ఆర్డీనేటర్ వొలాద్రి మల్లా రెడ్డి,బి ఆర్ యస్ మండల అధ్యక్షులు ధర్మారపు వేణు,కిషోర్, వెంకట్ రెడ్డి,మధు తదితరులు సన్మానించారు.

# ముచ్చటగా మూడోసారి బరిలోకి దిగనున్న శంకరన్న



**గూడూరు, ఆగష్టు 21(మనం న్యూస్):** సీఎం కేసీఆర్ ఆశీస్సులతో ముచ్చటగా మూడోసారి శంకర్‌నాయక్ బరిలో దిగనున్నారు. ఈ మేరకు గూడూరు మండల కేంద్రంలో పెద్దఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మానుకోట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌కి సీఎం కేసీఆర్ ముచ్చటగా మూడోసారి టికెట్ ప్రకటించిన సందర్భంగా గూడూరు మండల కేంద్రంలో పెద్దఎత్తున బాణాసంచాలు పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. సీఎం కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉప్పొంగిన ఉత్సాహం

## శంకర్ నాయక్‌కే మహబూబాద్ అసెంబ్లీ టికెట్

## బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు



**కేసముద్రం, ఆగష్టు 21( మనం న్యూస్):** శంకర్ నాయక్‌కు మూడోసారి మహబూబాద్ అసెంబ్లీ టికెట్ కేటాయించడంతో బిఆర్ఎస్ కార్యకర్తలు కేసముద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముచ్చటగా మూడోసారి టిక్కెట్టు రావడంతో మండలంలోని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు పట్టణానికి తరలివచ్చి డీజే సప్పులతో నృత్యాలు చేసుకుంటూ కెసిఆర్ జిందాబాద్ శంకర్ నాయక్ నాయకత్వం వర్ధిల్లాలి అంటు పట్టణ మొత్తం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు రావుల రవిచందర్ రెడ్డి, ఎంపీపీ ఓలం చంద్రమౌళీ,జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు సత్యానారాయ, మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, రైతు సంఘం మండల కోఆర్డినేటర్ దామలకొండ ప్రవీణ్, గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గౌన్ల యాదగిరి, మండల లోని గ్రామ సర్పంచ్లు ఎంపీటీసీలు కార్యకర్తలు తరలివచ్చినారు.



# లాటరీ విధానంతో విజయవంతంగా ఎక్సైజ్ షాప్ ల కేటాయింపు...

**మహబూబాబాద్, ఆగస్టు, 21(మనం ప్రతినిధి):** జిల్లాలో 59 మద్యం షాప్ లకు గాను ఏబీ ఫంక్షన్ హాల్ లో లాటరీ ప్రక్రియ ద్వారా జిల్లా కలెక్టర్ శశాంక పాల్గొని ప్రొహిబిషన్ , ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించి కేటాయింపులు జరిపారు. ముందుగా షాపుల వారీగా దరఖాస్తులు పరిశీలిస్తూ ఎక్సైజ్ శాఖ వారి పద్దతిలో ప్రత్యక్షంగా దరఖాస్తు దారుల ఎదురుగానే లాటరీ విధానంలో ఎంపిక చేసి ప్రకటించారు. ఈ విధంగా 1 నుండి క్రమ పద్ధతిలో 59 షాపులకు లాటరీ ద్వారా దరఖాస్తు దారులను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ పర్యవేక్షకులు కిరణ్ కుమార్, డి.ఎస్.పి.సత్యనారాయణ, పోలీస్, ఎక్సైజ్ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలలో అభివృద్ధి పనులు వేగవంతంగా ఉండాలి...



**మహబూబాబాద్, ఆగస్టు 21(మనం ప్రతినిధి):** గ్రామపంచాయతీ స్థాయి అభివృద్ధిలో అధికారులు జవాబుదారీగా పని చేయాలని పనులు వేగవంతంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డేవిడ్ ఆదేశించారు .సోమవారం ఐడిఓసి లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో మండల మున్సిపల్ గ్రామ పంచాయతీల అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నర్సరీలలో మొక్కల పెరుగుదల ఉండాలని ప్లాంటేషన్లో లక్ష్యాలను సాధించేందుకు మొక్కలు నాటేందుకు గుంతలు తీయించడం వంటి పనులు త్వరితగతిన చేపట్టాలన్నారు.వైకుంఠధామాలు సెగ్రి గేషన్ షడ్స్ నిర్వహణ గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు వంటి కార్యక్రమాలను పటిష్టంగా అమలుపరచాలన్నారు.దూరంగా ఉన్న వైకుంఠధామాలకు మిషన్ భగీరథ కనెక్షన్లు తీసుకోవాలని వీలుకాని పక్షంలో సోలార్ సిస్టం ద్వారా ఏర్పాట్లు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు.క్షేత్రస్థాయిలో పర్యటిస్తామని విధులలో నిర్లక్ష్యం వాటిస్తే సహించబోమని తెలియచెప్పారు.ఈ సమావేశంలో జడ్పి సీఈఓ రమాదేవి డిఆర్డిఏ పిడి సన్యాసయ్య డిపిఓ నర్మద ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు ఎంపీవోలు ఈజీఎస్ పిఓలు పాల్గొన్నారు.

# జనం మెచ్చిన నేత జననేత డిఎస్ రెడ్యా నాయక్



**డోర్నకల్, ఆగస్టు 21 (మనం న్యూస్):** రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సిట్టింగ్ ఎమ్మెల్యే లకు కాకుండా కొత్త వారికి అవకాశం ఇస్తారన్న ఊహాగానాల నేపథ్యంలో డోర్నకల్ నియోజకవర్గంలోని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కొంత అసహాయాన్ని గురైన నేపథ్యంలో ఎమ్మెల్యే రెడ్యా నాయక్ కే సీటు కేటాయించడంతో రాముతండా బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సీఎం కేసీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాము తండా గ్రామ సర్పంచ్ నూనావత్ బద్రునాయక్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నునావత్ శ్రీనివాస్ నాయక్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు ఎస్కే బాజీ ఎంపిటిసి శారదా రెడ్డి విద్యా కమిటీ చైర్మన్ గుగులోతు రాంబాబు బానోతు రాంబాబు బానోతు రమేష్ నునావత్ బాలు బానోతు బిచ్చు నునావత్ రాంబాబు గ్రామ పార్టీ నాయకులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మళ్లీ శంకర్ నాయక్ కె టికెట్

## బిఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం

## నెహ్రూ సెంటర్లో స్వీట్లు తినిపించుకున్న నాయకులు





**మహబూబాబాద్, ఆగస్టు 21(మనం న్యూస్) :** మహబూబాబాద్ అసెంబ్లీ టికెట్ బిఆర్ఎస్ పార్టీ ప్రస్తుత ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ కే టికెట్ కెటాయించడం తో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. సోమవారం నెహ్రూ సెంటర్లో టపాకులు కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్బాయి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మారినేని వెంకన్న పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు జరిపారు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ శ్రేణులు పట్టణంలోని మదర్ తెరిసా సెంటర్ చేరుకొని అక్కడ కూడా బాణాసంచాల పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ మూడోసారి అవకాశం రావడం బిఆర్ఎస్ లో సంతోషం వెల్లువిరిసింది. అదే జోష్ లో టిఆర్ఎస్ నాయకులు మహిళలు నాయకులు కార్యకర్తలు అధికంగా పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో మళ్లీ టిఆర్ఎస్కే గెలుస్తుందని నినాదాలు చేశారు.

# వయోవృద్ధులు సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలి...




**మహబూబాబాద్, ఆగస్టు 21(మనం ప్రతినిధి):** వయోవృద్ధులు సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా వైద్యాధికారి అంబరీష కోరారు. సోమవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో వయవృద్ధుల దినోత్సవంతో పాటు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్య శాఖ అధికారి మాట్లాడుతూ వయోవృద్ధులు ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు అదే విధంగా సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.వృద్ధులను పిల్లలు పట్టించుకోకపోతే తమ దృష్టికి తేవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రమాదేవి డిఆర్డిఏ పిఓ సన్యాసయ్య వైద్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్యానాయక్ అభ్యర్థిత్వం పట్ల సంబరాలు

## పలు ప్రచారాలకు తెర
## జోష్‌లో బిఆర్ఎస్ శ్రేణులు





**కురవి, ఆగస్టు 21 (మనం న్యూస్) :** డోర్నకల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కే మరోసారి టికెట్ ఛాన్స్ వరించింది. డోర్నకల్ నియోజకవర్గంలో ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఒక పర్యాయం మంత్రిగా పనిచేశారు. డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోటగా పేరున్న క్రమంలో రెడ్యా నాయక్ కాంగ్రెస్ పార్టీలో గెలిచి అభివృద్ధి పేరుతో బి అర్ ఎస్ గూటికి చేరారు. నాటి నుండి రెడ్యా నాయక్ పై ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓటమి చెందిన తాజా మంత్రి సత్యవతి రాథోడ్ మధ్య గ్రూపు విబేధాలు పొడచూపుతూనే ఉన్నాయి. సత్యవతి రాథోడ్ కు మంత్రి పదవి దక్కడం ,నియోజకవర్గంలో పాటు జిల్లాలో పార్టీ ముఖ్య నాయకులతో బలమైన క్యాడర్ ఏర్పాటు చేసుకోవడంతో పాటు రాష్ట్ర గులాబి బాసులకు అత్యంత నమ్మకస్తురాలుగా ఉంటూ కేసిఆర్ మాటే వేద వాక్కుగా పనిచేస్తూ వస్తున్నారు. సత్యవతి రాథోడ్ గతంలో ఎమ్మెల్యేగా నిలబడే టికెట్ అవకాశం తనకు నాయకత్వం కల్పిస్తే తాను డోర్నకల్ నుండే పోటీ చేస్తాననీ పత్రికా సుముఖంగా ప్రకటించారు. నాటి నుండి నిన్నటి వరకు డోర్నకల్ బిఆర్ఎస్ టికెట్ సత్యవాతి రాథోడ్ కు వచ్చే ఛాన్స్ ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది. గత కొంతకాలంగా కొంతమంది ముఖ్య అనుచరుల తో పాటు ముఖ్యనేతల్లో కూడా ఈ మాట చాటుగా గుప్పు మని నియోజకవర్గంలో చక్కర్లు కొట్టింది .అంతేకాకుండా మరీ కొంతమంది పార్టీ శ్రేణులైతే మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవితకే డోర్నకల్ టికెట్ దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయని బాహాటంగానే ప్రచారం చేశారు. దీంతో పార్టీ క్యాడర్లో కొంత నిరాశ నిసృహ ఏర్పడినప్పటికీ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకున్న పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నియోజకవర్గ గెలుపుకై కృషి చేస్తామని నాయకులు చెప్పుకొచ్చారు. దీంతో నియోజకవర్గంలో వస్తున్న వదంతులతో అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందో అనే అంశం నివురు గప్పిన నిప్పులా మారింది. ఈ పరిణామాల తరుణంలో సిట్టింగ్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మాత్రం ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా నియోజకవర్గ ప్రజల ను అన్ని అన్నివేళలా కంటికి రెప్పలా కాపాడుకుంది తానేనని, నీయోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది ,నీయోజకవర్గ ప్రజల దీవెనలు తనకే మెండుగా ఉన్నాయని ,డోర్నకల్ టికెట్ తనకే వస్తుందని నమ్మకంతో గత కొన్ని రోజులుగా నియోజకవర్గం లోని ప్రజల మన్నన ల కోసం క్యాంపెనింగ్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో నీయోజకవర్గంలోని పలు గ్రామాల్లోని ప్రజలు అభివృద్ధి జరగలేదని, ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని రెడ్యా పర్యటనలో నిరసనలు వ్యక్తం చేసినప్పటికీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మాత్రం తాను పని తాను చేసుకుంటూ పోయారు. నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేపట్టారు. యోజకవర్గంలో రెడ్యానాయక్ నిరసన సెగలు ఎదురవడం, గతంలో సత్యవతి రాథోడ్ డోర్నకల్ టికెట్ కోసం పరోక్షంగా మాట్లాడటం, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత పేరును కొంతమంది అనుచరులు ఎమ్మెల్యే టికెట్ ఆమెకే వస్తుందని తెరమీదకి తీసుకురావడంతో నియోజకవర్గంలో పార్టీ ముఖ్య నాయకుల సైతం అంతర్మదంలో పడినట్లు చర్చ జోరుగా సాగుతూ వచ్చింది. జరుగుతున్న అనునువమాన పరిణామాల,నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ 2023 ఎన్నికల బరిలో రాష్ట్రంలో 115 మంది ఎమ్మెల్యేల అభ్యర్థుల తోలి జాబితా ప్రకటించడం అందులో నియోజకవర్గ సిట్టింగ్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కు టికెట్ కన్ఫామ్ కావడంతో నియోజకవర్గంలో టికెట్ పై వస్తున్న వదంతులు, పలు అనుమానాలకు తెరపడినట్లయింది. దీంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం నింపినెట్లైంది.

**సంబరాలు జరుపుకున్న బిఆర్ఎస్ నేతలు**

డోర్నకల్ టికెట్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కే కన్ఫామ్ కావడంతో ఆయా పార్టీ శ్రేణులు, నాయకులు మండల కేంద్రంలోని ఆలయ సెంటర్లో టపాసులు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. జై కేసీఆర్, జై రెడ్యా నాయక్ ..అంటూ నినాదాలు చేశారు.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తోటలాలయ్య, బజ్జూరి పిచ్చిరెడ్డి, ముండ్ల రమేష్, రవి నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# బిజెపి గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి



**గార్ల, ఆగస్టు 21(మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గంలో బిజెపి పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త ఓ సైన్యంలా కృషి చేయాలని మహారాష్ట్ర సెషన్ స్పీకర్ కంగన్ ఘాట్ ఎమ్మెల్యే సమీర్ కునావర్ కోరారు. సోమవారంనాడు గార్ల మండల కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్ హాల్లో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు యశ్వంత్ ఠాకూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమానికి మహారాష్ట్ర కంగన్ ఘాట్ నియోజకవర్గ ఎమ్మెల్యే సమీర్ కునావర్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో కుటుంబ పాలన పై కల్లిబల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వంపై భారతీయ జనతా పార్టీ చేస్తున్న యుద్ధానికి ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలు నరేంద్ర మోడీ యొక్క పథకాలపై నమ్మకంతో రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కాషాయ జెండా ఎగరవేస్తుందని అన్నారు.వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 20 మంది యువకులను బిజెపి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీ సంస్థాగత విషయాలపై పార్టీ కార్యకర్తలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాలగని గోపికృష్ణ ,సురేందర్ నాయక్ ,రామచంద్రనాయక్ , జంపాల శ్రీను ,బుచ్చిబాబు , దేవావ,వీరస్వామి, నేలం నాగేంద్రబాబు కత్తి రాజేష్, నరేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి ఆశీర్వదించండి..

## వరసగా 8వ సారి బరిలోకి మంత్రి ఎర్రబెల్లి
## పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశా...!
## ప్రజల రుణం తీర్చుకుంటానని వెల్లడి



**తొర్రూర్, ఆగస్టు 21 (మనం న్యూస్):** తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించిన సీఎం కెసిఆర్ కి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి కృతజ్ఞతలు...! ధన్యవాదాలు అని మంత్రి ఎర్రబెల్లి దయాక ర్‌రావు పేర్కొన్నారు. ఆయన మరోసారి పోటీ చేస్తుండడంతో నియోజకవర్గంలో సంబరాలు అంబరాన్నంటాయి. వరసగా 8వ సారి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బరిలోకి దిగనున్నారు. ఓటమి ఎరుగని నేతగా ఉన్న ఆయన ఎమ్మెల్యేగా ఏడు సార్లు గెలుపొందారు. గతంలో ఒకసారి వరంగల్ ఎంపీ గా గెలిచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని, రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపానని, ఇంకో అవకాశం ఇస్తే, మీ సేవకుడి లా పని చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. పాలకుర్తి ప్రజలు మంచివారిని, తమకు మంచి చేసే వారిని ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుని గుండెల్లో నిలుపుకుంటారని అన్నారు. తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించిన సీఎం కెసిఆర్ కి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి కృతజ్ఞతలు...! ధన్యవాదాలు!! తెలిపారు. ఇదిలా ఉండగా పాలకుర్తి నియోజకవర్గంలో సంబురాలు అంబరాన్ని అంటాయి. హైదరాబాద్ లో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు పలువురు మంత్రి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# ఇల్లందు బిఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియా నాయక్‌ను ప్రకటించడం పట్ల సంబరాలు

**గార్ల, ఆగస్టు 21(మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బానోత్ హరిప్రియా హరిసింగ్ నాయక్ పేరు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించడంతో గార్ల మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ ఆద్వర్యంలో సోమవారంనాడు స్థానిక నెహ్రూ సెంటర్ లో బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ రెండవసారి ఇల్లందు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే హరిప్రియా హరిసింగ్ నాయక్ ను రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కెసిఆర్ నమ్మకాన్ని నిలబెడతామని అన్నారు. ప్రతి కార్యకర్త హరిప్రియ గెలుపుకు అహర్నిశలు శ్రమించాలని గ్రామ గ్రామనా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లింగాల ఉమేష్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి ఖదీర్ బాబా, గార్ల సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ,సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్య మోతిలాల్ శేరిపురం సర్పంచ్ ధరావత్ సక్రు నాయక్, మండల కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదరాలికి రవీందర్ చేయూత



**గార్ల, ఆగస్టు 21(మనం న్యూస్):**భారీ వర్షాలకు ఇంటి ప్రహరీ గోడ కూలి పోయి నిరాశ్రయురాలైన నిరుపేద రాలు అన్నపూర్ణమ్మకు గణేష్ యువసేన పిలుపు మేరకు బిల్డింగ్ వర్కర్ మేస్త్రీ రవీందర్ సోమవారంనాడు 2500 రూపాయల విలువగల కిరాణా సరుకులు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో గణేష్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్, సభ్యులు కోటి,శ్రీకాంత్, మల్లేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.